VISALAANDHRA VIJAYAWADA Phone No 376

700159

విశాలాంధ్ర

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం A 193

7 సంపుటి] విజయవాడ • 31 డిసెంబరు 1958 • బుధవారం [సంచిక 280

చెరకు కనీసధర

భారత ప్రభుత్వ మొండి వైఖరికి ప్ర సో పార్టీ నిరసన

అహ్మదాబాద్, డిసెంబరు 29

చెరకు కనీసధర టనుకు రూపాయలు చొప్పున నిర్ణయించాలని ఉత్తరప్రదేశ్, బీహార్ శాసనసభలలో ఏకగ్రీవంగా చేసిన సిఫార్సును భారతప్రభుత్వం అంగీకరించనందుకు తన నిరసన తెలుపుతూ ప్ర సో పార్టీ జాతీయ కార్యవర్గం నేడిక్కడ తీర్మానం చేసింది

భిలాయ్ కర్మాగారానికి రష్యా డీజిల్ యింజన్లు

మాస్కో, డిసెంబరు 29

భారతదేశంలోని భిలాయ్ ఉక్కు కర్మాగారానికి గాను యుక్రెన్‌లోని 'లుగాన్‌స్క్ డీజిల్ లోకోమోటివ్ వర్క్స్' వారు 29 డీజిల్ యింజన్లను తయారుచేసినట్లు 'టాస్' నేడు ప్రకటించింది

నవచైనా సాధిస్తున్న అభివృద్ధి చరిత్రలోనే అద్వితీయం

విజయవాడగోష్ఠిలో పార్లమెంటులోని కాంగ్రెసు సభ్యుడు శ్రీ యం. గోవిందరెడ్డి ప్రశంస

భూసంస్కరణలే ఈ అభివృద్ధికి ప్రధాన హేతువని మరొక పార్లమెంటు సభ్యుడు వడయార్ వివరణ

విజయవాడ, డిసెంబరు 29

చైనాదేశం యీనాడు సాధిస్తున్న అభివృద్ధి చరిత్రలోనే అపూర్వమని పార్లమెంటు సభ్యుడు శ్రీ యం గోవిందరెడ్డిగారు నేడిక్కడ జరిగిన ఒక గోష్ఠిలో ప్రసంగిస్తూ చెప్పారు

"వ్యవసాయ రంగంలో చైనా ఇటీవల సాధించిన అభివృద్ధి విషయంలో ఎలాంటి అనుమానాలు మనకు లేవనవసరంలేదు. అక్కడ జరిగినదేమో గాంధీగారు విశ్వామిత్ర సృష్టిలాంటిదన్నారు. అక్కడి ప్రజలలోనూ, నాయకత్వంలోనూ కనబడ్డ విశిష్టతా, జాతీయాభివృద్ధిపైగల అభిమానమే ఇందుకు కారణం" అని పార్లమెంటు సభ్యులు శ్రీ యం గోవిందరెడ్డిగారు నేటిసాయంత్రం ఇక్కడజరిగిన 'చైనా అభివృద్ధి గోష్ఠి'కి అధ్యక్షత వహిస్తూ అన్నారు. ఈ గోష్ఠిని స్థానిక భారత చైనా మిత్రమండలి వారు ఏర్పాటుచేయగా శ్రీ గోవిందరెడ్డిగారు రాజ్యసభ సభ్యులు పార్టీకి రాజీనామా చేసిన తరువాత జరుగుతున్న భారత-చైనా మిత్రమండలి జాతీయ కార్యవర్గ సమావేశం సందర్భంగా ఈగోష్ఠి ఏర్పాటు కాగా ఈసందర్భంలో స్థానిక దివ్యజ్ఞాన సమాజ భవనంలో చైనా అభివృద్ధిని చూపే ఒక ప్రదర్శన కూడా ప్రారంభించారు

గోష్ఠికి పట్టణంలోని పుర ప్రముఖులు, న్యాయవాదులు, విద్యావేత్తలు పలువురు హాజరైనారు.

శ్రీ గోవిందరెడ్డిగారు తమ ఉపన్యాసంలో ఇంకా ఇలా అన్నారు "చైనాలో సాధింపబడిన అభివృద్ధి సంభ్రమాశ్చర్యాలు కల్గించేదిగావుంది. అక్కడికి 1949 లో స్వాతంత్ర్యం లభించినది. 1951 తరువాత కూడా పరిపాలనా సంస్కరణలు అమలు జరిపారు. తర్వాత ప్రజల ఆరోగ్యాభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యత నిచ్చారు. అంటువ్యాధులను అరికట్టడానికి మూడు నెలలు కృషిచేశారు. చిన్నచిన్న గ్రామాలలోకూడా వైద్యులను కొద్దికాలపు శిక్షణ నిచ్చి అంటు వ్యాధుల్ని అరికట్టారు. ఈ విషయంపై మేము చైనాలో పర్యటించేటప్పుడు ఒక బ్రిటిష్ వైద్యుడు శాస్త్రజ్ఞత ప్రశ్నించగా ఇట్టి అభివృద్ధిని ఏ దేశమూ ఇంత త్వరగా సాధించలేదని ఆయన చెప్పారు. అక్కడి అభివృద్ధికి మూలకారణం ప్రజలను ప్రతి విషయంలోనూ ఆలోచిస్తూ నిర్ణయించేవారిగా చేయడమేనని చెప్పారు శ్రీగోవిందరెడ్డిగారు ఇంకా ఇలా అన్నారు. అక్కడ ప్రతి రోడ్డు మీదా, సినిమాహాలుదగ్గర, కార్మికుల గ్రామాలు వ్యవస్థలదగ్గర పెద్ద పెద్ద బోర్డులు వుంచి వాటిలో ప్రజలకు కావలిసిన విషయాలు వ్రాయడం, ఎర్రచైనా ఎలా తీసుకున్నారంటే అని చూపినవారు ధైర్యంగా ఆ విషయం వ్రాసి ఆయా కరపత్రాలలో తెలియజేయడం జరుగుతుందనీ - చేరగుడు పెంటుకే ఆ విషయం ఒప్పుకొనడం కూడా జరుగుతుందనీ ఆయన చెప్పారు. చైనాలోని మంచిని మనం వెంటనే గ్రహించాల్సివుంది. అక్కడ సాంఘిక ఇండస్ట్రీస్, ఫ్యాక్టరీ మేనేజర్లుగా శ్రీలు పనిచేస్తున్నారు. రైతులు ఉత్సాహవంతంగానూ, స్వార్థరహితంగానూ జీవితాభివృద్ధికి కృషి చేయడం చేయగలుగుతున్నారు. అక్కడ పెద్ద పెద్ద పారిశ్రామిక నిర్మాణాలు కూడా తక్కువ ఖర్చుతో చేయడం జరుగుతున్నదనీ ఆయన చెప్పారు. చైనాలోని మంచిని మనం వెంటనే గ్రహించాల్సివుంది. అక్కడ సాంఘిక ఇండస్ట్రీస్, ఫ్యాక్టరీ మేనేజర్లుగా శ్రీలు పనిచేస్తున్నారు. రైతులు ఉత్సాహవంతంగానూ, స్వార్థరహితంగానూ జీవితాభివృద్ధికి కృషి చేయడం చేయగలుగుతున్నారు. అక్కడ పెద్ద పెద్ద పారిశ్రామిక నిర్మాణాలు కూడా తక్కువ ఖర్చుతో చేయడం జరుగుతుంద

విశాలాంధ్ర

బుధవారం 31 12 58

నుక్రుమా

ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్న ఘనా ప్రధాని నుక్రుమా, ఆఫ్రికా ఖండంలో నేడు పెల్లుబుకుతున్న జాతీయ పునరుజ్జీవనానికి ప్రతిబింబం తిరతిరాలుగా పాశ్చాత్య సామ్రాజ్యవాద పరిపాటికు వచన విధానానికి గురియై ఇటీవలనే స్వాతంత్ర్యం పొందిన దేశాలలో ఘనా ఒకటి ఆఫ్రికా పశ్చిమ తీరంలో ఘనా దేశవైశాల్యం 92 వేలచదరపుమైళ్లు జనాభా 50 లక్షలు శతాబ్దాలుగా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దోపిడీకి గురయిన ఘనా స్వాతంత్ర్య ఉద్యమం 1947 లో తీవ్రరూపం ధరించింది నుక్రుమా నాయకత్వాన, నాటినుండి ఘనా ప్రజలు శాసనోల్లంఘన కార్యక్రమాన్ని చేపట్టారు ప్రభుత్వం వేలాది దేశభక్తులను అరెస్టు చేసి జైళ్లలో నిర్బంధించింది రాజద్రోహ నేరంక్రింద నుక్రుమాకు మూడేండ్ల కఠిన శిక్ష విధించింది

కాగా, జాతీయోద్యమం ఘనా ప్రజలలో దృఢంగా వేరూనుకుని ఫలితంగా, బ్రిటిషు ప్రభుత్వం 1951 లో ఎన్నికలు జరపక తప్పలేదు ఆ ఎన్నికల్లో నుక్రుమా పార్టీ అయిన కన్వెన్షన్ పీపుల్సు పార్టీ అఖండ మెజారిటీ పొందింది. ఎన్నికలు పార్లమెంటులో 56 స్థానాలు పొందింది. ఆ సాధించిన ఈ విజయం బ్రిటిషు సామ్రాజ్యవాదులకు విసుగు పుట్టించింది. తమ పదవులు పోగొట్టుకోవలసి వస్తుందేమోనని, తిరిగి ఎన్నికలలో విజయం సాధించి అధికారాన్ని చేపట్టి నెలలోపు స్వాతంత్ర్యం పొందింది. ఆ పదవిని స్వీకరించిన తరువాత ప్రధాని నుక్రుమా పార్లమెంటు సాధించిన విజయం పార్లమెంటు ప్రజాస్వామ్యం గమనించుకుని, ఒక డైనమిక్ శక్తిని పొందిన ఘనా తన స్వాతంత్ర్యం సుస్థిరం చేసుకోటానికి ఇతర దేశాల స్వాతంత్ర్యోద్యమాలకు సాయపడటానికి నిరంతరం కృషిచేస్తున్నది గినియా అను మరొక స్వతంత్ర దేశంతో కలిసి ఘనా గినియా రిపబ్లికులు ఇటీవలనే ఏర్పరచింది.

కాగా ఘనా సిరియా లో స్వాతంత్ర్య పరిరక్షణకు ఈజిప్టు సిరియాలతో కూడిన ఐక్య అరబ్ రిపబ్లిక్ తోడ్పడినట్లే, ఆఫ్రికా దేశాల స్వాతంత్ర్య పోరాటాలకు, ఘనా - గినియా రిపబ్లిక్, ఒక వేదికగా ఉన్నది

ఢిల్లీ పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ నుక్రుమా ఆఫ్రికా ప్రజల జాతీయ వాంఛను స్పష్టంగా వెల్లడించారు ఈ నాటికీ వలస పాలన క్రందవున్న ఆఫ్రికా దేశాలకు కూడా విముక్తి సాధించి, స్వతంత్ర ఆఫ్రికన్ యూనియన్ ఏర్పడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు ఆఫ్రికాలోని మొత్తం యాభై తొమ్మిది దేశాలలో, తొమ్మిది మాత్రమే ఇప్పటికీ స్వాతంత్ర్యం పొందాయని మిగతా దేశాల స్వాతంత్ర్య సముపార్జనకై సామ్రాజ్యవాదులపై అంతిమ యుద్ధానికి తాము సన్నద్ధమౌతున్నామని అన్నారు గత నవంబరు నెలలో ఘనా రాజధాని అక్రాలో జరిగిన ఆఫ్రో ఆఫ్రికా మహాసభ లక్ష్యం ఇదేనని స్పష్టం చేశారు

విదేశ వ్యవహారాలలో భారత దేశంవలెనే ఘనా కూడా ప్రపంచ శాంతి కొరకు కృషిచేస్తూ, క్రియాశీల తటస్థ విధానాన్ని అనుసరిస్తుందని ఢిల్లీలో మరొకసభలో ప్రసంగిస్తూ నుక్రుమా ప్రకటించారు బాండుంగ్ సూత్రాలు తాము కట్టుబడి ఉంటామని కూడా తెలియజేశారు

ఆఫ్రికా ఖండంలోని నీగ్రో ప్రజలు మేల్కొని తమ స్వాతంత్ర్య పోరాటాలను దీక్షతో కొనసాగించడం, ఇరవయ్యో శతాబ్దంలోని విశిష్టత 20 కోట్లమంది నీగ్రోలకు ఆఫ్రికా జన్మభూమి బ్రిటిష్, ఫ్రెంచి, బెల్జియం, తదితర సామ్రాజ్య వాదులు ఈ ఖండాన్ని ఆక్రమించుకొని, వేర్వేరు దేశాలుగా విభజించి, తమ, దోపిడీని సాగిస్తూ వచ్చారు ఇప్పటికీ మధ్య ఆఫ్రికాలోని చాలా దేశాలు సామ్రాజ్యవాదుల 'ధర్మకర్తృత్వం క్రిందనే వున్నాయి బ్రిటిషుసామ్రాజ్యవాదులు కెన్యాలోను, ఫ్రెంచి సామ్రాజ్యవాదులు అల్జీరియాలోను, అమానుషమైన పాలనను కొనసాగించుకోవటానికి దారుణమైన హత్యాకాండను సాగిస్తూనే వున్నారు

మానవ రూపం మొట్టమొదట తొలి ఎత్తిన ప్రాచీన ఖండాలలో ఆఫ్రికా ఒకటి అని కాలక్రమేణ తెగలు, తెగలుగా అక్కడ నుండి ప్రపంచం నలుమూలలకు మానవజాతి విస్తరించిన చరిత్ర తెలియజేస్తున్నది అట్టి ప్రాచీన ఖండం, ప్రాచీన ప్రజలు, స్వాతంత్ర్యం పొంది, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పాటు ముందుకు సాగినవాడు మొత్తం ప్రపంచ చరిత్ర రూపురేఖలే మారిపోగలవని ఎంచవచ్చు

ఘనా ప్రధాని నుక్రుమాకు భారతప్రజలు హృదయపూర్వకమైన స్వాగతమిస్తున్నారు నుక్రుమా భారత సందర్శనం ఫలితంగా, ఉభయ దేశాల మధ్య, ప్రజలమధ్య సత్సంబంధాలు దృఢతరం కాగలవని ఆశించుదాం

ప్రభుత్వ ప్రెస్ వర్కర్ల జీతాలు

శ్రీ వీరాస్వామిగారి విమర్శ

హైద్రాబాద్, డిసెంబరు 29

దేశరాజధాని సంఘంవారు ప్రెస్ వర్కర్లకు నిర్ణయించిన జీతాలు చాలా తక్కువగా వున్నాయనీ వారిలో ఇది మరీ 8 తరగతులు అంటే వాటిని తిగ్గించడానికి మారు దేశరాజధాని సంఘం వారు వాటిని 14 తరగతులు చేశారనీ పేర్కొన్నారు ప్రభుత్వ ప్రెస్ కార్మిక సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ వీరాస్వామిగారు ప్రకటించారు

ఒకేరకం పనిచేస్తున్న మోనో ఆపరేటర్లకు ఐదుగ్రేడ్లు, లినోటైప్, లైనర్ టైపురాయరేటర్లకుమూడుగ్రేడ్లు నిర్ణయించడం సబబుగా లేదన్నారు కంపోజిటర్లు, టైడ్లు ప్రూఫ్రీడర్లు మెషిన్ పనివారి విషయంలోకూడా ఇలాగే అక్కడక్కడ జరిగాయన్నారు ఆ యాయా ప్రభుత్వ ప్రెస్సులో పనిచేసేవారికి దృఢంగానిలిచి ఈ అక్రమాలను తొలగించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు (ని ని)

పాత్రికేయుల కొత్త జీతాల స్కేళ్లు

ప్రజాభిప్రాయాన్ని ఆహ్వానిస్తూ వేతనాలసంఘం ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 29

పాత్రికేయుల వేతనాల సంఘంవారు పాత్రికేయుల జీతభత్యాలకు తాత్కాలిక స్కేళ్ళను నిర్ణయించి వాటిని ప్రజాభిప్రాయం కోసం నేడు విడుదల చేశారు

ఈ కొత్త కూడవలప్రకారం పత్రికలు అన్ని తరగతులుగా పుటాయి పత్రికవృత్తిలో జీతభత్యాల ప్రమాణాన్ని బట్టి కాక జీతాన్నిబట్టి వుటుంది

ఈ కొత్త జీతాలు ఎ బి తరగతి పత్రికలకు 1957 మే నుంచీ సి తరగతి పత్రికలకు 1958 జూలైనుంచీ మిగిలిన డి ఇ ఎఫ్ తరగతి పత్రికలకు ప్రభుత్వ ఉత్తర్వు జారీఅయిన నాటినుంచీ అమలు జరగాలని సూచించారు

పత్రికల తరగతులు

పత్రికల తరగతులను కారిలా నిర్ణయించారు 50 లక్షలకు పైబడ్డ సాలీనా ఆదాయంగల పత్రిక 'ఎ' తరగతి 25 నుంచి 50 లక్షలలోపు ఆదాయం వుంటే 'బి' తరగతి పన్నెండున్నరనుంచి పాతిక లక్షలలోపు ఆదాయం వుంటే 'సి' తరగతి అయిదునుంచి పన్నెండున్నర లక్షలలోపు వుంటే 'డి' తరగతి రెండున్నర అయిదులక్షల మధ్య నుంటే 'ఇ' తరగతి రెండున్నర లక్షలు ఆదాయానికి తగ్గితే ఎఫ్ తరగతి

ఒకే పత్రిక రెండు మూడు చోట్ల నుంచి వెలువడే పద్ధతిలో ఆ అన్ని పత్రికలకు వేరువేరుగా ఆదాయంబట్టి అందులో కేంద్ర ఆదాయాన్ని ఎక్కువగా వుంటే ఆతరగతినే అన్ని టికీ వర్తింపచేయాలి

ఒకే యజమాని ఆధ్వర్యాన అనేక పత్రికలుంటే అన్ని పత్రికల ఆదాయాలను దేశీయంగా లెక్కట్టాలి అలా లెక్కట్టగా అది సి డి ఇ ఎఫ్ తరగతుల్లో చేరినట్లయితే వాటికి వెనువెంటనే వున్న పై తరగతుల్లో చేర్చాలి కాగా ఆ గుంపులోని పత్రికల్లో అన్నింటికన్నా పై తరగతిపత్రికకుమాత్రమే ఇది తక్కువగా వుండవచ్చు కాని అంతకన్నా తక్కువగా వుండరాదు

కారపత్రికలకు కూడా ఆదాయాన్నిబట్టి కాకుండా తరగతులు అంటారు. పన్నెండున్నర లక్షల పాలుకంటే ఆదాయాన్ని మించితే ఒక ఎ తరగతి అయిదు పన్నెండున్నర లక్షలలోపు రెండవ తరగతి ఒకటి అయిదులక్షలలోపు మూడవ తరగతి అంతకు తక్కువైతే నాల్గవ తరగతి

కాలానికి రెండుసార్లు మూడుసార్లు వెలువడే పత్రికనికూడా కారపత్రికలుగానే పరిగణిస్తారు

వార్తాసంస్థలను పాత్రికలక్షణం, పత్రికలు, అంతకలోపు ఆదాయాలతో మూడు తరగతులు చేశారు

విశాలంలో ప్రధాన కార్యాలయం గల వార్తాసంస్థ మొదటి తరగతి వార్తాసంస్థగా వుంటుంది

1958 నుంచీ ప్రతి రెండేళ్ళ ఆదాయాన్నిబట్టి పత్రికలకు, వార్తాసంస్థలకు తగ్గాలను మార్చుకోవచ్చును

కరువుభత్యం ఇవ్వడంకోసం రాజధాని నగరాలు ఒకటవ తరగతివనూ, రెండు లక్షలకు మించిన జనాభాగల నగరాలను రెండవ తరగతివనూ మిగిలిన వాటిని మూడవ తరగతివనూ విభజించారు

పాత్రికేయులు అన్ని తగ్గాలుగా వుంటారు ఆ తగ్గాలిలి

1 సంపాదకుడు

2 సహాయ సంపాదకుడు, సంపాదకీయ వ్యాఖ్యాత, న్యూస్ ఎడిటర్, ప్రత్యేక విలేఖరి

2 ఎ (ఎ బి తరగతి పత్రికలకు మాత్రమే) ప్రధానఉపసంపాదకుడు చీఫ్ రిపోర్టరు, సీనియర్ విలేఖరి కేంద్రంలో పనిచేసే విలేఖరి

3 ఉపసంపాదకులు, రిపోర్టరు, విలేఖరి వగైరా

4 ప్రూఫ్‌రీడర్లు

జీతాలు

ఎ తరగతి ఇందులో సంపాదకునికి జీతం నిర్ణయించలేదు కాని అది రెండు వేలకు మాత్రం తగ్గరాదు

బి దేవతరగతివారికి 700 నుంచి 1250 వరకు రెండు 'ఎ' వారికి 600 నుంచి 1000 వరకు మూడవ తరగతివారికి 800 నుంచి 900 వరకు, నాల్గవతరగతి వారికి 150 నుంచి 350 వరకు జీతాలు

బి తరగతి సంపాదకునికి జీతం 1500 లకు తగ్గరాదు రెండవతరగతి 600 నుంచి 1000 వరకు, రెండవ తరగతి 500 నుంచి 800 వరకు, మూడవ తరగతి 200నుంచి 700వరకు, నాల్గవతరగతి 125 నుంచి 500 వరకు

సి తరగతి సంపాదకుడు 600 నుంచి 1000 వరకు, రెండవతరగతి 400 నుంచి 650, మూడవతరగతి 175 నుంచి 500, నాల్గవతరగతి 100 నుంచి 250

డి తరగతి సంపాదకుడు 350 నుంచి 650, రెండవ తరగతి 200 నుంచి 450, మూడవ తరగతి 125 నుంచి 300, నాల్గవ తరగతి 90 నుంచి 200

ఇ తరగతి సంపాదకుడు 200 నుంచి 400, రెండవ తరగతి 150 నుంచి 325, మూడవ తరగతి 100 నుంచి 275, నాల్గవ తరగతి 80 నుంచి 150

ఎఫ్ తరగతి సంపాదకుడు 150 నుంచి 250, రెండవ తరగతి 125 నుంచి 200, మూడవ తరగతి 80 నుంచి 150, నాల్గవ తరగతి 70 నుంచి 125

కరువు భత్యం

కరువుభత్యంకోసం నిర్ణయించిన మూడు స్థలాలకు జీతాన్నిబట్టి కరువు భత్యం ఇలా వుంటుంది

జీతం 100 వరకు వుంటే భత్యం 65, 55, 45, జీతం 101 నుంచి 200 వరకు భత్యం 85, 75, 55, జీతం 201 నుంచి 300 వరకువుంటే భత్యం 95, 80, 60, జీతం 301 నుంచి 500 వరకు అయితే భత్యం 110 90, 70 జీతం 501 నుంచి 750 వరకు వుంటే భత్యం 130, 110, 85 జీతం 751 రూపాయలు దాటితే భత్యం 150, 130, 100 వుంటుంది

పార్టుటైం విలేఖరులకు నిర్ణయించిన భృతి ఆయా ప్రాంతాలనుబట్టి ఇలా వుంటుంది ఎ 100,75,25, బి 75,50 20, సి 50 40,15, డి 40,30,15, ఇ 25 20,10 ఎఫ్ 25,15,10

మిగతా కళ్యాణాలను గురించి పాత్రికేయులే పరస్పరాంగీకారంతో నిర్ణయాలు చేసుకోవచ్చును

పాత్రికేయులకు పాత జీతం బకాయిలను కూడను, అన్నిల్ల కరువులలో చెల్లించాలి

మహారాష్ట్ర సమితి ప్రదర్శనలు

పోలీసు ఆటంకాయి పు

బొంబాయి, డిసెంబరు 28

బెడిర్కాడ కర్నూలు మండలసమితి సమావేశం జరుగుతున్న పరిసరాలకు పూనికి 100 గజాల దూరంలోనుండు వేలమంది ప్రజలు సంయుక్త మహారాష్ట్ర ప్రదర్శనలు నినాదాలిస్తున్న సందర్భంలో వారిని బొంబాయి పోలీసులు అడ్డగించారు

ఈ ప్రదర్శనలో అనేకమంది స్త్రీలుకూడా పాల్గొన్నారు, పూనా నల్లకొండాలలో ప్రదర్శన జరిపారు బొంబాయి ముఖ్యపట్టణంగా సంయుక్త మహారాష్ట్ర నిర్మాణం జరగాలని, ప్రస్తుతం హైదరాబాద్ ప్రాంతం చేరివున్న మరాఠీ భాషా ప్రాంతాలైన బెర్గాం, కార్వార్, నిపాణీలనుసంయుక్త మహారాష్ట్రంలో అంతర్భాగంగా రూపొందించాలని వీరు నినాదాలిచ్చారు

సంయుక్త మహారాష్ట్ర సమితి ప్రదర్శనలకు వృద్ధ మహారాష్ట్ర నాయకులైన శ్రీ సేనాపతి బాపట్, బొంబాయి శాసనసభా ప్రతిపక్ష నాయకుడు శ్రీ యు ఆర్ పాటిల్ శ్రీ ఎ కె అత్రే (ఎం ఎల్ ఎ) బొంబాయి కమ్యూనిస్టుపార్టీ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్ జి సర్దేశాయి గారలు జాయ త్వం వహించారు

అలాగే ద్విభాషారాష్ట్ర నిర్మాణ వ్యతిరేక నినాదాలిస్తూ సభికులకు పాగిపోతున్న 800 మంది సోషలిస్టుపార్టీకి చెందిన కార్యకర్తలను కూడా పోలీసులు అరెస్టుచేయించారు

చైనాలో భారతీయ సాహిత్యం అనువాదం

పెకింగ్, డిసెంబరు 29

చైనా భాషలోకి భారతీయ సాహిత్యం విరివిగా అనువదింపబడుతున్నది "మహాభారతం"లోని కొన్ని భాగాలు సంస్కృత మూలగ్రంథం నుండి సరాసరి అనువదింపబడ్డాయి భారత కళపు ఉత్తమోత్తమ కృతియైన కాళిదాసుని "శాకుంతలం" 949 లో పూర్వమే ఎనిమిది, తొమ్మిదిసార్లు అనువదింప బడింది కాని ఆ అనువాదాలు సంస్కృతంనుండి చేయబడలేదు ఇప్పుడు సంస్కృతం నుండి కొత్త అనువాదం తయారు చేయబడింది ఇది చైనీస్ నాటకరంగంపై విజయవంతంగా ప్రదర్శింపబడుతున్నది కాళిదాసుని "మేఘదూత"కూడా చైనీస్ భాషలోకి అనువదింపబడింది చైనీస్ భాషలోకి అనువదింపబడిన భారతీయ కావ్యాల్లో మొదటిది "కృష్ణ టిక్", శిలాదిత్యుని "నాగానందిక" మొదలైనవి ఉన్నాయి ఇవన్నీ సంస్కృతంనుండే అనువదింపబడ్డాయి

టాగూర్ కవి రచనలు కొన్ని మళ్ళీ అనువదింపబడ్డాయి "గీతాంజలి" "నైవేద్యం" "బాల్యం" "పడవమనిషి" మొదలైనవాటి అనువాదాలు పరిమార్కరించబడ్డాయి ఆధునిక భారతీయ రచయితల్లో కొద్దిమంది రచనలు చైనాభాషలోకి యెత్తబడి తెలియజేసినవి ఇప్పుడు ప్రేమ్‌చంద్ కథలు హిందీలోనుంచి చైనీస్ భాషలోకి అనువదింపబడ్డాయి ఇతర ఆధునిక భారతీయ రచయితల రచనలనూ ప్రచురింపబడ్డాయి శరత్చంద్రుని "పెండ్లికాని కూతురు" కృష్ణచంద్ర, శ్వేతా అహమ్మద్ అబ్బాస్‌ల కథానికలు, హరీంద్ర చట్టోపాధ్యాయుడియొక్క "నేను మానవుని గురించి కవిత చేస్తాను" అన్న కవితా సంపుటి, ధనపాల్ భట్నాగార్ "ఆశ" బి కె రాయ్ "నిపాయి" యశ్ చోప్రా "మొదటి అలల" యల్ కె చావ్లా "మొదటి మాలి" బాలాచార్య "శ్రీ" "పంచతంత్రం"ని టాగూర్ రచనలను అనువదించడంలో నిమగ్నులై వున్నారు

నుక్రుమా ప్రసంగం

(మొదటి పేజీ తరువాయి)

పారణకు ఘనా అంతరంగిక విధానాలను తీసుకోండి ఘనా ప్రజల్లోని భిన్న అంతస్థుల వారందరిలోను జాతీయ దృక్పథాన్ని రంగరించి పోయడంలో ఘనా అనేక సమస్యల్ని ఎదుర్కొన్నది అయితే సామ్రాజ్యవాదీనం ధరించిందోరణుల కతీతంగా జీవించగల ఒక మార్గ సమాజ సృష్టికి ఘనా కృషిచేసింది

కొన్ని విదేశ పత్రికల ప్రచారం

"ఘనాకు వ్యతిరేకంగా కొన్ని విదేశాలోని పత్రికలు దురుద్దేశపూర్వకమైన ప్రచారం సాగిస్తున్నాయని ఆయన విమర్శించారు

"ఆఫ్రికా ఖండంలోని పిల్లి ప్రాంతీయ యుద్ధాలు విదేశీయుల పదఘట్టనక్రింద నలిగిపోరాదనే మేము కోరుకుంటున్నాం ఈ సందర్భంలో అనేకరూపాలైన ఏకాంత్రపు పదేపదే విత్తం పుడరాదనే భారతప్రభుత్వ అభిప్రాయమే మేము పూర్తిగా అర్థ చేసుకుంటున్నాం" అని ఆయన అన్నారు

ఆయుధ పోటీ అంతరించాలనీ, అణ్వస్త్ర పరీక్షల్ని నిషేధించాలనీ కూడా డాక్టర్ నుక్రుమా పేర్కొన్నారు

పశ్చిమ రాజ్యాల కీనుక

పశ్చిమ దేశాలు సంప్రదాయంగా అనుసరిస్తూ వచ్చిన 'ప్రజాతంత్ర రాజ్యాంగ విధానాలను ఘనా కూడా అనుసరించడం లేదని ఒక విమర్శ వుంది ఈ విషయంలో ప్రజాస్వామ్యం పట్ల పశ్చిమ రాజ్యాల ద్వంద్వ నీతిలో కొందు ప్రాథమిక విషయాల జోలికి నేను వెళ్లదల్చుకోలేదు ఒకటి, వస్తుతః ఘనా కూడా ప్రజాతంత్ర లక్షణం గల్గి వున్నట్టి కతిపయ శతాబ్దాలుగా ఘనా ప్రజలు తెగ అధిపతులకు చెప్పవలసిన బాధ్యతలు నిర్వహించారు అయితే ఈ పాలకులు ప్రజలు విధించిన నియమాలకు, నిబంధనలకు సురిడి పొరపాటు లెన్నడైనా చేయడానికి పోయినట్లయితే ప్రజలు వారిని ఘనా ప్రజలు నిర్దయిస్తారు ప్రజాతంత్ర పరిపాలన విధానం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పొందిన అనుభవాల దృష్ట్యా చూచినట్లయితే, మా దేశ సంప్రదాయాల పరిపాలన పద్ధతులకు సన్నిహితంగావుండే విధానాన్నే మేము రూపొందించ గలుగుతే కాగలదు

"ఇక రెండవవిషయం, పార్వజనీన ఓటింగుపద్ధతి, స్వేచ్ఛాస్వాతంత్ర్యం రెండు ప్రాథమిక సూత్రాలను అగౌరవించినవారికాలమూ మేము అనుసరించే విధానాలు ప్రజాతంత్ర లక్షణానికి ఏమాత్రమూ తక్కువకావు" అని డాక్టర్ నుక్రుమా స్పష్టపరిచారు.

భారతదేశం అందదండలు

న్యూఢిల్లీ, డిసెంబరు 29

ఆఫ్రికాలోని ఘనా భారతప్రభుత్వ సహకారాన్ని అందదండలు అందిస్తుందని, భారత రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ఘనా ప్రధానికి చెప్పారు

భారతదేశపు క్షేమపరిశీలన సమితి ఘనా ప్రధాని గౌరవార్థం జరిపిన విందులో ప్రసంగిస్తూ శ్రీ మీనన్ పై విధంగా చెప్పారు

భాక్రా ప్రాజెక్టు సందర్శనకు

నుక్రుమా ప్రయాణం

భాక్రానంగల్ ప్రాజెక్టు సందర్శించేందుకు ఘనా ప్రధాని నేటి రాత్రి యిక్కడినుండి బయలుదేరి వెళ్ళారు ప్రాజెక్టు సందర్శనానంతరం శుక్రవారం తిరిగి వస్తారు ఆయన తన పర్యటనలో పుస్తకాలు కొన్నారు ఢిల్లీలోని భారతీయులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు

కొత్త రేడియో కార్యక్రమాలు

విద్యార్థులకు, కార్మికులకు

హైద్రాబాద్, డిసెంబరు 28

1959 జనవరినుండి విశ్వవిద్యాలయ విద్యార్థులకూ, పారిశ్రామిక కార్మికులకు ఆకాశవాణి హైద్రాబాద్ కేంద్రంనుండి కార్యక్రమాలు ప్రసారమవుతాయి

విశ్వవిద్యాలయ కార్యక్రమం తెలుగులోనే వుంటుంది ఆ కార్యక్రమాలు ఆంధ్రలోని మూడు విశ్వవిద్యాలయ విద్యార్థులకు-ఉస్మానియా ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీల విద్యార్థులకు, తదితర విద్యాసంస్థలకు ఉద్దేశించబడినవిగా సాంస్కృతిక, విద్యా సమస్యలపై ప్రముఖ విద్యావేత్తల ప్రసంగాలు వుంటాయి విశ్వవిద్యాలయాలకు సంబంధించిన కార్యక్రమాలను ప్రతి సోమవారం సాయంత్రం 7 30 గంటలకు విజయవాడ, హైద్రాబాద్ రేడియో కేంద్రాల నుండి వినవచ్చు మెట్టమొదట ప్రసారం జనవరి అయిదవ తేదీన వుంటుంది ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ శ్రీ డి నరసింహారెడ్డిగారి సంభాషణతో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది

పారిశ్రామిక కార్మికులను సంబంధించిన కార్యక్రమం, ఫిల్మ్, తదితర సంగీతంతో కూడుకొని వుంటుంది

పత్రికలకు గల ఉన్నత స్థానం

పండిత పంత్ వివరణ

బొంబాయి, డిసెంబరు 29

"దేశంలో పత్రికలకున్న స్థానం అత్యున్నతమైనది కాబట్టి ప్రతివారి పైనా తీవ్రబాధ్యత వుంది" అని కేంద్రహోంశాఖామంత్రి శ్రీపండిత పంత్ పేర్కొన్నారు భారత పత్రికా సంస్థకాగా తన గౌరవార్థం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అన్నారు

పత్రికలు కొరకు నడ్డేటంది ఆకుపనులు అన్నారు

మోతన్న బాధ్యత చాల గొప్పది అందుకనే మీ సహకారాన్ని, సలహాలను కావాలని మేము కోరుకుంటాం మీ అంత మీ ప్రాంతపు సమస్యలను వదలివేయాలని నేనుకోరుకున్నానని మీరు భావించరాదు తప్పు మార్గాన పట్టేవారిని తిరిగి సక్రమ మార్గంలోకి తీసుకొని రావడం అవసరమే అయితే అలాగే మీరు మీ పనిని తోటి పత్రికలతోనే చేయాలి

దేశంలో పత్రికా స్వతంత్ర వాతావరణం వుండటం అవసరమని శ్రీపంత్, ప్రెస్ కౌన్సిల్ వెలువరించిన అభిప్రాయంతో ఏకీభవించారు అయితే ఈ వార్తాసంస్థ ప్రభుత్వంతో ఎలాటి సంబంధంలేని స్వతంత్రసంస్థగా నుండాలన్నారు అందుకనే మరో వార్తాసంస్థను స్థాపించే విషయంలో ప్రభుత్వం ఎలాంటి పాత్రను నిర్వహించవలదేదన్నారు సంస్థ ఏర్పడితే దానికి అన్ని విధాలా సహకారమిచ్చి అది జయప్రదంగా నడవడానికి ప్రభుత్వం తోడ్పడగలదని ఆయన హామీ యిచ్చారు

సన్నిహితంగావుండే విధానాన్నే మేము రూపొందించ గలుగుతే కాగలదు

భూదానదేశం అందదండలు

న్యూఢిల్లీ, డిసెంబరు 29

ఆఫ్రికాలోని ఘనా భారతప్రభుత్వ సహకారాన్ని అందదండలు అందిస్తుందని, భారత రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ఘనా ప్రధానికి చెప్పారు

భారతదేశపు క్షేమపరిశీలన సమితి ఘనా ప్రధాని గౌరవార్థం జరిపిన విందులో ప్రసంగిస్తూ శ్రీ మీనన్ పై విధంగా చెప్పారు

కొత్త కర్రలు

లండన్, డిసెంబరు 29

బ్రిటిష్ పార్లమెంటు బ్రిటిష్ తయారు కొన్ని నిర్మాణాన్ని సూచించి అంతర్జాతీయ వార్త సంస్థలు 'యూ పి' వార్తాసంస్థ యులు వ్యాఖ్యానిస్తూ బ్రిటిష్ తయారు కర్రల ప్రాజెక్టు సందర్శనం కరం తేలుచున్న లేదు అందుకనే బయలుదేరి వెళ్ళారు

కొత్త రేడియో కార్యక్రమాలు

విద్యార్థులకు, కార్మికులకు

హైద్రాబాద్, డిసెంబరు 28

1959 జనవరినుండి విశ్వవిద్యాలయ విద్యార్థులకూ, పారిశ్రామిక కార్మికులకు ఆకాశవాణి హైద్రాబాద్ కేంద్రంనుండి కార్యక్రమాలు ప్రసారమవుతాయి

విశ్వవిద్యాలయ కార్యక్రమం తెలుగులోనే వుంటుంది ఆ కార్యక్రమాలు ఆంధ్రలోని మూడు విశ్వవిద్యాలయ విద్యార్థులకు-ఉస్మానియా ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీల విద్యార్థులకు, తదితర విద్యాసంస్థలకు ఉద్దేశించబడినవిగా సాంస్కృతిక, విద్యా సమస్యలపై ప్రముఖ విద్యావేత్తల ప్రసంగాలు వుంటాయి విశ్వవిద్యాలయాలకు సంబంధించిన కార్యక్రమాలను ప్రతి సోమవారం సాయంత్రం 7 30 గంటలకు విజయవాడ, హైద్రాబాద్ రేడియో కేంద్రాల నుండి వినవచ్చు మొట్టమొదట ప్రసారం జనవరి అయిదవ తేదీన వుంటుంది ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ శ్రీ డి నరసింహారెడ్డిగారి సంభాషణతో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది

పారిశ్రామిక కార్మికులను సంబంధించిన కార్యక్రమం, ఫిల్మ్, తదితర సంగీతంతో కూడుకొని వుంటుంది

నాగార్జున సాగర్ ఆయకట్టు నిర్ణయం

కుడికాల్వ ప్రాంతంలో పరిశోధనలు పూర్తి

హైద్రాబాద్, డిసెంబరు 29

నాగార్జునసాగరం కుడికాల్వ ఆయకట్టు నిర్ణయానికి గైకొనవలసిన ప్రాథమిక చర్యలన్నీ దాదాపు పూర్తి అయ్యాయి

కాల్వల్లో లాభం పొందగల మొత్తం భూమిలో తరతమ భేదాలతో వున్న భూమట్టాలకనుగుణంగా ఒక్కొక్కటి పట్టుగల ప్రాంతాన్ని కొన్ని భాగాలుగా నిర్ణయిస్తారు ఇలా నిర్ణయించినందువలన పనులు తగ్గుతాయి

ఇది ఇంజనీర్లు చేసిన ఆర్థిక భూసారాన్ని వ్యవసాయ శాఖవారు పరిశోధిస్తారు ఇలా పరిశోధించి మాగాణి పంటలకు అనువైన భూములేవి, మెట్టపంటలకు అనువైన భూములేవి అని నిర్ణయిస్తారు ఈ రెండూ పనులూ ముగిసిన మీదట పంట కాల్వలను నిర్ణయిస్తారు ప్రతి కాల్వ కిందా ఏయే భూములు సాగవుతాయో అప్పటికి స్పష్టంగా తేలిపోతుంది

ఇప్పుడు నాగార్జునసాగరం కుడి కాల్వకింద భూసారపరీక్షలు పని చేస్తున్నాయి అయితే ఎడమకాల్వ కింద ఈపరిశోధనలు సాగించడానికి చాలా ఇబ్బందులు కలుగుతాయి తెలంగాణా గ్రామాలకు సరియైన సర్వేపటాలేవీ గ్రామాలు సరిహద్దులూ, పొలాల సరిహద్దులూ కూడా సరిగా నిర్ణయించలేదు అదుగాక ఈ మొత్తం ప్రాంతాన్నంతనీ తిరిగి సర్వేచేయించడానికి ఆంధ్రప్రభుత్వం నిర్ణయించింది ఆ నిర్ణయాను సారం ఇంజనీరింగు శాఖవారు గ్రామాలను సరిహద్దులను నిర్ణయించే కార్యక్రమంలో నిమగ్నులై వున్నారు

ఆయకట్టు నిర్ణయానికి కాలువల తుదిసరిహద్దులు కూడా పాంతంచలేదు కాగా ఆయకట్టులో సగం మాగాణి సగం మెట్ట పంటలకు అవకాశం కల్పిస్తే బాగు చుంటదనుకొన్నారు

నీటిపారుదల సౌకర్యాలకు కూడికి 50 నుండి 60 శాతంవరకు లెక్కించాలని కూడా అనుకొన్నారు మెట్ట ప్రాంతాలలో కొండలకు కాల్వలు తవ్వవలసివుండు, ఆ కాల్వ ఆయకట్టు కొద్దిగానే వున్నప్పుడు మొత్తం ఆయకట్టుకంతా పాసులకి లేవాలని ఒక ప్రతిపాదన వచ్చింది మైదాన ప్రాంతాలలో కాల్వలు తవ్వవలసినప్పుడు మాత్రం ఆయకట్టులో 50 60 శాతం భూమిని సాగుకలెత్తే సరిపోతుంది తీవ్రధోరణుల్లో ఆయకట్టు త్వరగా అభివృద్ధి పొందగలదని అనుకొంటున్నారు

ప్రేంచిప్రజలపై పన్నులభారం

పారిస్, డిసెంబరు 29

ఫ్రాన్స్‌లో జనవరి 1 నుండి లేదంటే పోస్టేజ 20 ఫ్రాంకులనుండి 25 ఫ్రాంకులకు పెరుగుతుంది నిరుద్యోగ ఆర్థికవ్యవస్థ క్రింద ఫ్రెంచి ఆర్థికమంత్రి పిరే తయారు చేసిన బడ్జెటును పూర్తిచేసేందుకు ఈ క్రింది విధంగా ప్రజలపైభారం మోపబడుతోంది

రైల్వే ఛార్జీలు పెంచబడతాయి అలాగే సరకుల రవాణా ఛార్జీలు కూడా హెచ్చించబడ్డాయి ఆహార పదార్థాలు, బొగ్గు నష్టాలు విమానంలో పన్నులకు కోత పెట్టారు

ఢిల్లీ వర్గాల హర్షం

బ్రిటన్ నిర్ణయంపై

న్యూఢిల్లీ, డిసెంబరు 28

బ్రెస్లిగ్, తదితర యూరప్ దేశాలు కొన్నిటిని స్వేచ్ఛగా మారకం చేసుకోవచ్చునని ఇటీవల బ్రిటన్, మరికొన్ని యూరప్ దేశాలు చేసిన ప్రకటనపట్ల న్యూఢిల్లీవర్గాలు హర్షం వెలిబుచ్చాయి

బ్రెస్లిగ్ ప్రాంతంలో సభ్య రాజ్యంగా వున్న భారతదేశంపై ఈ చర్యవల్ల తక్షణప్రభావం

నాగార్జునసాగర్ సర్వేపార్టీకి నిరుద్యోగం

మొగలాయిలోటు, డిసెంబరు 28

నాగార్జునసాగర్ సర్వేపార్టీలోని 123 మంది మేస్త్రీలను, 40 మంది సెలవుదారులను, 15 మంది జవానులను ఈనెల 1వ తేదీనుండి తొలగించి నట్లు తెలుస్తున్నది

వీరు మిరాయాలగూడెం, చెలకట్ల మొదలగు డివిజన్‌లకు వెళ్ళి ఉద్యోగాలకు దరఖాస్తుపెట్టారు కాని ఖాళీలు లేవని అధికారులు చెప్పారు

రేడియో

గురువారం జనవరి 1

విజయవాడ

ఉదయము 6 30 శుభోదయము, 6 40 భక్తిరంజని, 7 0 (తెలుగు), 7-15పిల్లల్లో మారాజాను నామస్వరం 7-45 సంగీత శిక్షణ మధ్యాహ్నము 12 30 నామ్యసంగీతం, 1-0 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే) 1 30 ఎస్ డి. సుబ్బయ్య భాగవతార్ పాయంత్రం 5-0 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామస్థులకు 7 0 (తెలుగు), 7 15 గ్రామస్థులకు, 7 30 'సంగీతోత్సవము (మద్రాసు నుండి రిలే), 9 15 లలిత సంగీతం 9 30 నంద - సంగీత రూపకము (మద్రాసు నుండి రిలే) 10 0 'సంగీతోత్సవము (మద్రాసు నుండి రిలే) 11-0 సమాప్తి

హైదరాబాద్ (బి)

ఉదయము 6 30 సుప్రభాత్, 7-0 (తెలుగు), 7 45 సంగీత శిక్షణ 8 15 (హిందీ), మధ్యాహ్నము 12 30 ఎస్ ఎస్ రాజు, 1 0 కార్మికుల కార్యక్రమం, 1 30 లలితచిత్రం 2-0 సితార్, సాయంత్రము 6 0 స్థానిక ప్రకటనలు, 6 15 గ్రామస్థులకు, 7 0 (తెలుగు), 7 15 గ్రామస్థులకు, 7-30 'సంగీతోత్సవము (మద్రాసు నుండి రిలే), 9 15 లలిత సంగీతం (విజయవాడ నుండి రిలే), 9 30 'సంగీత [illegible] (మద్రాసు నుండి రిలే), 10-0 [illegible] (మద్రాసు నుండి రిలే)

బజారు ధరలు

విజయవాడ, డిసెంబరు 30

[మధ్యాహ్నం గంట 1 సరకు]

బంగారం ధరలు

[illegible]మి పుట్లా	115	8 0
నూనె	114	8 0
పసరము	75	4 0
[illegible]ండి : 100 తులములు	189	0 0
తులము	1	15 6

ధాన్యం ధరలు కొత్తది

[illegible] డిసెంబరు	రు 25	0 0
[illegible]రమాసాలు	23	0 0
[illegible] డిసెంబరు	22	0 0
[illegible]క్టోబరు	21	4 0
[illegible]సెంబరు	21	4 0
[illegible]నాయుడి	20	12 0

బియ్యం ధరలు కొత్తది

[illegible] డిసెంబరు	రు 58	0 0
[illegible]రమాసాలు	56	0 0
[illegible] డిసెంబరు	54	0 0
[illegible]క్టోబరు	52	8 0
[illegible]సెంబరు	52	8 0
[illegible]నాయుడి	51	8 0

అపరాల ధరలు

[illegible]సములు 240 పౌ	46	0 0
[illegible]దులు	53	0 0
[illegible]చ్చపెసలు 250	75	0 0
[illegible]చ్చపెసలు (మొట్టమి)53/-	58	0 0
[illegible]నగలు (శేషగిరి)	44	0 0
[illegible]నగలు (తంగాలు)	52	8 0
[illegible]నియాలు(35కిలోలు)28/	25	0 0
[illegible]లుకలు (కొత్తది)	43	0 0
[illegible]నుగులు	89	0 0
[illegible]ంచనార (ఉయ్యూరు)	104	8 0
[illegible]బ్బరిగుడ్డ దబ్బా	40	0 0
[illegible]ల్లిలి మణుగు	11	8 0
[illegible]ల్లం పాతది 4 8 0	5	8 0
[illegible]ర్చి ,, 16/ 0	25	0 0
[illegible]పల్లి ,, 1 7 0	2	4 0
[illegible]ంతపండు ,,	6	0 0
[illegible]వ్వులమూట,,	33	8 0
[illegible]ముగసగపప్పు 177 పౌ		
[illegible]ద్దయ్యపేట కొత్తపప్పు	55	0 0
నల్లగొండ	55	8 0
[illegible]నె మణుగు	15	10 6
,, శేర్ 160 పౌనులు	20	10 0
[illegible]బ్బరిగుడ్డలు 1000పౌన్లు	215	0 0
,, కొత్త	188	0 0
[illegible]ంచులు 100	100	0 0
[illegible]టో పార్సర్లు డిసెంబరు	92	0 0
[illegible]పుడు 2 వ పట్టు	10	8 0
,, 3 వ పట్టు	12	8 0

వేరుశెనగపంటను చౌకగా కొంటున్న గుత్తవ్యాపారులు

మార్కెట్ యార్డులవిషయం పునరాలోచించాలని నర్సరావుపేట తాలూకా రైతుసంఘం విజ్ఞప్తి

నర్సరావుపేట, డిసెంబరు 28

నర్సరావుపేట తాలూకా రైతు సంఘ కార్యకర్తల సమావేశం యిటీలల Konkనపాలెం గ్రామంలో జరిగింది సమావేశంలో రైతాంగం పరిస్థితినిగురించి చర్చించారు

మార్కెట్ కమిటీవారు వేరుశెనగ కొనుగోలు యీ సంవత్సరం ఘోరమైన పెట్టారు. ఇదివెట్టిన తర్వాత వేరుశెనగ ఉత్పత్తిదారులు వ్యయ ప్రయాసలకు లోనై తీరా యార్డులకు సరుకు తీసుకెళ్ళితే గుత్త వ్యాపారులు కాడచాకగా కొంటున్నారు గత సంవత్సరం 90 110 ల మధ్య క్వింటాలు వుంటే యీ సంవత్సరం 60-90 ల మధ్య కొంటున్నారు. గుత్త వ్యాపారులు యథేచ్ఛగా దోచుకొంటున్నారు ఫలితంగా వేరుశెనగ ఉత్పత్తిదారులు నష్టపడి ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం మూడు ధరలుబెట్టి కనీస ధర నిర్ణయించి కొనిపించకుండా వేరుశెనగ ఉత్పత్తి వారులను గుత్తవ్యాపారుల దయాదాక్షిణ్యాలకు వదలటంవల్ల యీ సమావేశంవారు తీవ్రనిరసన తెలియజేశారు. కొద్దిపాటి ఉత్పత్తిదారులు సరుకు 15, 20 మైళ్ళు శ్రమపడి యార్డులకు తీసుకెళ్ళితే పదో యిరవైరూపాయలు కూడా ప్రభుత్వం దృష్టిలో వుంచుకొని మార్కెటు యార్డుల విషయం పునరాలోచించాలని కోరారు

సమావేశంలో ఇంకా కొన్ని తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

నర్సరావుపేట తాలూకాలో మిర్చికంటు యీ సంవత్సరం అధిక వర్షాలతో రోగాలతో పూర్తిగా పాడైపోయింది ప్రభుత్వం మిర్చిపై విధించిన వ్యాపార పన్నుల ఉత్పత్తి పన్నును యీ సంవత్సరం రద్దు చేయాలి

వ్యాపార పంటపై విధించినపన్నులకు గ్రామ పారిశ్రామికులు పెన్సులు కూడా తయారుచేస్తున్నారు ప్రభుత్వం దీనిని రద్దు చేయాలి

రైతులు ప్రభుత్వ బ్లాక్ డెవలప్‌మెంటుపథకాల అక్రమాలు పాంబుతుకు లాయింట్ పట్టాలకు యిచ్చుటలేదు ప్రభుత్వం ఆయా గ్రామాలలో పట్టాలు వెంటనే డిస్ట్రిబ్యూషన్ చేయించవలసిన చేయాలి, లేకుంటే జాయింట్ పట్టాలకుకూడా అప్పులు మంజూరుచేయాలి

కౌలుదారులు (గ్రామోద్యోగులు మొదలగైనవారు కాకుండా) కూడా తమకు వేరుశెనగ ఉత్పత్తిదారులు నష్టపడి ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం మూడు ధర నిర్ణయించి కొనిపించకుండా వేరుశెనగ ఉత్పత్తి వారులను గుత్తవ్యాపారుల దయాదాక్షిణ్యాలకు వదలటంవల్ల యీ సమావేశంవారు తీవ్రనిరసన తెలియజేశారు. కొద్దిపాటి ఉత్పత్తిదారులు సరుకు 15, 20 మైళ్ళు శ్రమయ్యప్రయాసలపాలై యార్డులకు పోతే యిరవైరూపాయలు కూడా ప్రభుత్వం దృష్టిలో వుంచుకొని మార్కెటు యార్డుల విషయం పునరాలోచించాలని కోరారు

సమావేశంలో ఇంకా కొన్ని తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

నర్సరావుపేట తాలూకాలో మిర్చికంటు యీ సంవత్సరం అధిక వర్షాలతో రోగాలతో పూర్తిగా పాడైపోయింది ప్రభుత్వం మిర్చిపై విధించిన వ్యాపార పన్నుల ఉత్పత్తి పన్నును యీ సంవత్సరం రద్దు చేయాలి

వ్యాపార పంటపై విధించినపన్నులకు గ్రామ పారిశ్రామికులు పెన్సులు కూడా తయారుచేస్తున్నారు ప్రభుత్వం దీనిని రద్దు చేయాలి

రైతులు ప్రభుత్వ బ్లాక్ డెవలప్‌మెంటుపథకాల అక్రమాలు జ

రిపబ్లిక్ దినోత్సవంనాడు భిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీ తొలి ఫర్నెస్ పని ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబరు 29

భిలాయ్‌వద్ద సోవియటు నిపుణులు నిర్మిస్తున్న ఉక్కు ఫ్యాక్టరీలోని మొదటి ఫర్నెస్ జనవరి 26 వ తేదీని - భారత రిపబ్లిక్ దినోత్సవంనాడు - పని ప్రారంభిస్తుంది. పనిప్రారంభమైన ఇరవై నాల్గు గంటల్లోనే, మన దేశపు ప్రభుత్వరంగంలో రోజుకు ఒక వెయ్యి టన్నుల చొప్పున దుక్కయినుము ఉత్పత్తి ప్రారంభమవుతుంది భారతదేశ పారిశ్రామికీకరణలో దీనితో ఒక కొత్తశకం ప్రారంభమవుతుంది.

మొదటి ఫర్నెస్ పని ప్రారంభించేశాడంతో భిలాయ్ ఉక్కు కర్మాగారం ప్రాజెక్టులో మొదటి దశ పూర్తి అవుతుంది

ఈ ఫ్యాక్టరీ నిర్మాణ విషయంలో సోవియట్ దేశం తనకంటు సాటిలేని పూర్తిగా కంపించి ఉక్కు పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి పరికరాలు కలిగి అంతా కలిసి అయిదు లక్షల టన్నుల దుక్కయినుము సాటిలేని సోవియటు కంపెనీ

ప్రారంభంలో చిక్కులు, అడ్డంకులు కలుగుతుంటినప్పటికీ, భిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం నిర్ణీత కాలంలోనే పూర్తి అవుతుందని నమ్మకంగా తెలుస్తోంది

ఈ ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో జరుగుతున్న ఆలస్యం గురించి ఇటీవల సోవియట్ ప్రధాని కృశ్చేవ్, ప్రధాని నెహ్రూకూ ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి దీని వల్ల చాల నష్టచితం కలుగుతుంది ఈ నిర్మాణానికి సంబంధించిన భారం మరూ దీనిని త్వరగా పూర్తిచేయడం గురించి శ్రద్ధ వహిస్తున్నారు

వచ్చే సంవత్సరంలోనే ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి కావుతుందని ఇప్పుడనుకుంటున్నారు అంతేకాదు. ఆ సంవత్సరాంతానికల్లా అన్నిశాఖలను నిర్వహించేందుకు తగిన తర్ఫీదునుకూడా సోవియట్ నిపుణులు భారతీయులకు అప్పటికి ఎక్కడైనా నిపుణులు మిగిలిఉంటే, సాంకేతిక విషయాలలో నిపుణులకు సహాయంచేసే పనిలో ఉంటారు.

అరబ్బురిపబ్లిక్ ఇరాక్ సన్నిహిత సంబంధాలు

కైరో, డిసెంబరు 29

బహ్యఅరబ్బు రిపబ్లిక్, ఇరాక్ దేశాలు రెండింటిమధ్య చాల సన్నిహితమైన సంబంధాలనే తాను కాంక్షిస్తున్నానని ఇరాక్ రిపబ్లిక్ ప్రధాని కరీమ్‌ఖాసిమ్ అధ్యక్షులు నాజర్‌కి టెలిగ్రామ్ తంతివార్త పంపారు

విజయవాడ అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలో బర్తరఫులు

విజయవాడ, డిసెంబరు 29

శ్రీ జగన్నాథ్యదయ పథకం క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే విజయవాడలో నిర్వహించబడుతున్న అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలో పనిచేస్తున్న అయిదుగురు మహిళలను అధికారులు బర్తరఫు చేశారు

ఇంటింటికి తిరిగి అగ్గిపెట్టెలను సరిగా అమ్మలేక పోయారన్న సాకుచెప్పి ఈ అయిదుగురు కార్మికులను కార్మిక ప్రభుత్వ పరిశ్రమలశాఖ అసిస్టెంటు డైరెక్టరు బర్తరఫుచేశారు

అసలు ఈ అయిదుగురు కార్మికులు అమ్మకాలు సాగించటానికి నియుక్తులైనవారనీ, ఫ్యాక్టరీలో పనిచేసేందుకే నియమించబడినవారనీ తెలుస్తోంది బర్తరఫు చేయబడిన వారిలో ముగ్గురు కొండేళ్ళ సర్వీసు పూర్తి చేశారు దీనిని ప్రభుత్వం యాజమాన్యపు ఉపకార నేరమని శిక్షణ పొందినవారని కూడా తెలుస్తోంది

తమను అన్యాయంగా అధికారులు తొలగించారని తెలియజేస్తూ, వీరు ఆంధ్ర ప్రభుత్వం పరిశ్రమల డైరెక్టరుకు ఒక నివేదిక అందజేశారు

మహబూబు నగరు టెక్నికల్ కాలేజి

హైద్రాబాదు, డిసెంబరు 29

మహబూబు నగరంలోని టెక్నికల్ కాలేజిని ఆంధ్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొంది. ఈ కాలేజిని 1956 లో ప్రారంభించారు కాని తగినన్ని నిధులు లేనందున నిర్వహణలో ఇబ్బందులు కలిగాయి అందువలన కాన్నిప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకొంది.

అంతర్జాతీయ అభివృద్ధి బ్యాంకు పెట్టుబడులు

పారిస్, డిసెంబరు 20

పునర్నిర్మాణం అభివృద్ధికి సంబంధించిన అంతర్జాతీయ బ్యాంకు అధికార పెట్టుబడుల రెట్టింపు కానున్నట్లు తెలుస్తోంది ఫలితంగా యిప్పటున్న మొత్తంకాక వెయ్యి కోట్ల డాలర్లు అదనంగా పెట్టుబడి పెట్టనున్నది ఈ వార్తను ప్రపంచ బ్యాంకువారు ప్రకటించారు.

పాయిమంటల ప్రమాదాలు

హైద్రాబాద్, డిసెంబరు 29

యాకూత్‌పురాలో క్రిమికీటకాలు నేని అనే 18 సంవత్సరాల యువతికి ఒళ్లంతా కాలడంవల్ల ఆస్పత్రిలో చేర్చారు స్టౌమీదపంటచేస్తూవుండగా స్టౌలోంచి పెద్దమంటవచ్చి వళ్లు కాలింది. ఇటీవల పంట సమయంలో ఒళ్ళు కాలడంవల్ల 4 మంది మహిళలను హైద్రాబాదు ఆస్పత్రులలో చేర్చారు స్టౌలను జాగ్రత్తగా చేశానందున ఈ ప్రమాదాలకు కారణం అయినట్లు చెపుతున్నారు

యూరప్ దేశాల సెంట్రల్ బ్యాంకుల సంతృప్తి

లండను, డిసెంబరు 29

మొన్న శనివారంనాడు బ్రిటన్ అమలుపరచిన కరెన్సీ సంస్కరణల నిర్ణయంపై వచ్చిన అభిప్రాయాలకు యూరప్ దేశాల సెంట్రల్ బ్యాంకులు సంతృప్తి ప్రకటించాయి

ఒక్కసంవత్సరంలోపుగా ఫ్రెంచి కాగైనా ఫ్రాంకు ఒడుదుడుకులేని గట్టి కరెన్సీలలో ఒకటిగా రూపొందనున్నదని ప్రపంచ కరెన్సీవ్యవహారాలపై ఒక ప్రఖ్యాతనిపుణుడు అభిప్రాయం వెలిబుచ్చారు

బొంబాయి కాంగ్రెసు ధనసంతో సర్దార్ వల్లభాయి పటేల్ పోలుకు మండితపటం, పోలుపథకంనాడు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ శంకరయ్య నిరాహారదీక్ష

నెల్లూరు, డిసెంబరు 30

చాపడిపోల స్థానపరిశోధనం శ్రీ గోలి శంకరయ్యగారు ఇక్కడ నిరాహారదీక్ష ప్రారంభించి నేటికి మరికొద్దిరోజులైంది

నెల్లూరులో చాపడిపోలపరిశోధనం ఆందోళన అనాటికాదు ఉధృతమవుతున్నది నెల్లూరు విద్యార్థిని రూపాయికి రెండు శేర్ల చొప్పున చాపడిపోల ద్వారా అమ్మించాలని వ్యవసాయశాఖలోని, పేదప్రజల ఊరేగింపులు తీసి, ప్రదర్శనలు చేసి కోరుతున్నారు.

నిన్నరాత్రి ఇక్కడి తప్పుల పేటలో శ్రీ పరుచూరి రామకోటయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది శ్రీయుతులు కావుల రమణయ్య, పద్మనాభరెడ్డి (జనసంఘం), ఎల్. వి కృష్ణారెడ్డి (సోషలిస్టుపార్టీ), టి రాయప్ప (కమ్యూనిస్టుపార్టీ), మహ్మద్ ఇస్మాయిల్ (నెల్లూరు పట్రికా సంపాదకుడు) మొదలగు సభలో ప్రసంగించారు ప్రభుత్వం వెంటనే చాపడిపోలను తెరవాలని డిమాండు చేశారు నెల్లూరులో సాగుతున్న ప్రస్తుత ఉద్యమంపట్ల ప్రభుత్వం అసంతృప్తిని వ్యక్తంచేస్తున్న వైఖరిని విమర్శించారు

న్యూయార్క్‌లో తిరిగి పత్రికల కోలాహలం

న్యూయార్క్, డిసెంబరు 29

నేటికి మూడువారాలుగా పత్రికల లేకుండాపోతున్న అక్షలాది న్యూయార్క్ నగర పౌరులకు నేడు పత్రికలు అందాయి పత్రికా యజమానులకు పత్రికలు బట్వాడా చేసే కార్మికులకు మధ్య సమాధాన పూర్వకమైన ఒడంబడిక జరగడంవల్ల కార్మికులు సమ్మె విరమించారు. తిరిగి నేడు పత్రికలు వెలువడ్డాయి

ఆఫ్రికా అభివృద్ధికి ఐరాస ఆర్థిక సంస్థ

అడ్డిస్ అబాబా, డిసెంబరు 29

ఆఫ్రికా ఆర్థికాభివృద్ధి సమస్యల పరిష్కారానికి అంతర్జాతీయ సంస్థ కావాలన్న విషయాన్ని పూర్వపరిశీలనకు ఐరాస ప్రధాన కార్యదర్శి హామర్‌షోల్డ్ తెలియజేశారు

కొత్తగా ఏర్పడ్డ ఐరాస ఆఫ్రికా ఆర్థికసంఘం ప్రారంభ సమావేశం సందర్భంలో హామర్‌షోల్డ్ పైవిధంగా చెప్పారు.

పాక్ మాజీమంత్రి ఆస్తి ప్రభుత్వ స్వాధీనం

లాహోర్, డిసెంబరు 29

పశ్చిమ పాకిస్తాన్ మాజీ ఆర్థికమంత్రి సుహ్రావర్దీ హుస్సేన్ క్విజిల్‌బాష్‌కు చెందిన 900 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్లు స్థానికపత్రికలు ఒక వార్తను ప్రకటించాయి

చైనా అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

సమస్యలు బాగా చక్కగా పరిష్కరించుకొన్నారు. దానికి అక్కడి భూసంస్కరణలే కారణం చాలా దేశాలు శత్రుత్వం వహించినా కూడా వారు అభివృద్ధి సాధించడం అనేది చాలా గొప్ప విషయం" అని అన్నారు

అఖిల పిమ్మట అఖిలభారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి శ్రీ నందూరి ప్రసాదరావుగారు ప్రసంగిస్తూ, భారత రైతులలో చైనాలో జరిగిన అభివృద్ధిని గురించి తెలుసుకోవాలనే ఆసక్తి ఎక్కువగా వున్నదన్నారు అక్కడపండిన రికార్డు పంటలకు కారణం ఇటీవల జరిగిన రసాయనిక, జీవశాస్త్రాల అభివృద్ధి కారణమని కూడా ఆయన చెప్పారు

తర్వాత ఆయన కమ్యూనిస్టులనుగురించి ప్రసంగించి నీటికి చైనాలోని అభివృద్ధికి సంబంధం చాలావుందన్నారు కాస్త్రవిషయాల అభివృద్ధిని మనం కూడా నేర్చుకోవలసివచ్చునన్నారు

1956 లో చైనాలో పర్యటించి వచ్చిన శ్రీ దోర్బల శేషాద్రిశాస్త్రిగారు ఈ సదస్సులో ప్రసంగిస్తూ చైనా రైతు, కార్మికుడూ 11 గంటలు రోజూ పనిచేస్తున్నారనీ, అక్కడి అభివృద్ధికి మూలకారణమనీ అన్నారు ఎనుములు కాదరంలో భాగ్యనగరం, పత్రజని మొదలైన వాటిని కూడా చూడటం వారిలో ఒకేమనని కూడా ఆయన అన్నారు. మన దేశంలో విద్యావంతులైనవారు వ్యవసాయం అంటే ఏదో అంటుకోరానిదిగా చూస్తున్నంతసేపూ మనం అభివృద్ధి గాంచలేమనీ మన ఆహార సమస్య తీరాలంటే చైనాలోలాగా మనం కొన్ని విషయాలు కట్టుకోవలసిన అవసరం ఉందనీ ఆయన అన్నారు భూదానోద్యమ వ్యవసాయాభివృద్ధి [illegible] రయారు [illegible] గురు చూచుచేశారు

అంతకుముందు శ్రీ గ్యాదిచేడ్ పంపిన ఒక పెద్ద వ్యాసాన్ని భారత చైనా మిత్రమండలి కార్యదర్శి శ్రీ నంది చదివారు సభ ప్రారంభంలో శ్రీ ఉమ్మెత్తల శేషరావు ప్రసంగించారు.

శ్రీ శేషాద్రిశాస్త్రిగారి అధినాయకత్వంలో సభ ముగిసింది

బహిరంగసభ

మంగళవారం సాయంత్రం మున్సిపల్ ఆడిటోరియంలో భారత చైనా మిత్రమండలివారు బహిరంగ సభ, వైజ్ఞానిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు

నేటి ముఖ్యమైన వ్యాసకర్త శ్రీ పాన్నం వీరభద్రయ్యగారు తమ రాష్ట్రంలో భారత - చైనా మిత్రమండలి జాతీయ కార్యవర్గ సభ్యులకు విశేషములను అల్పాహారం నిండు చేశారు కార్యదర్శి శ్రీ నంది పత్రికలవారితో మాట్లాడుతూ తమ మునుపటి సమావేశం 1959 ఏప్రియల్ నెల మొదటి వారంలో బరోడాలో జరగనుందన్నారు. తమముందు 144 కాళ్ళు కల్గివున్నదనీ, బొంబాయి - కలకత్తా నగరాలలో చైనా భాషా బోధనకు తరగతులు ఏర్పాటు చేసిందనికూడా ఆయన చెప్పారు. శ్రీ గోవిందరెడ్డిగారు ఆహ్వాన సంఘం వారికి కార్యవర్గంతరపున కృతజ్ఞత తెలిపారు.

ఇ. ఎం. ఎ కు వత్తాసు

పారిస్, డిసెంబరు 27

ఫ్రాన్స్, జర్మనీ, బెల్జియం, లక్జంబర్గ్, హాలండ్స్ (ఈమధ్యనే "బెనెలక్స్" పేరుతో కూడా వ్యవహరిస్తారు) ఇటలీ, డెన్మార్క్, స్వీడన్, బ్రిటన్ పేరాలు యూరోపియన్ మార్కెటింగ్ సంస్థను బలపరుస్తున్నాయని బ్రిటిష్ ఆర్థికమంత్రిత్వశాఖకు చెందిన ఒక ప్రతినిధి లండన్‌లో ఒక పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు

ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సూచన అధ్యక్షుడుగా శ్రీ రాజకృష్ణబోసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

రైస్‌మిల్లు పనివారి కనీస వేతనాల సంఘం

ప్రభుత్వ పక్షపాతానికి నిరసనతెల్పుతూ శ్రీ సత్యనారాయణరెడ్డిగారి ప్రకటన

హైద్రాబాద్, డిసెంబరు 30

రైస్‌మిల్లు మరియు పనివారి కనీస వేతనాల నిర్ణయానికి నియమించిన కమిటీలో ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాన్సిలుకాని, దాని అనుబంధ సంస్థలుకాని ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం ప్రభుత్వ చర్యకు నిరసన తెలుపుతూ ఎ పి టి యు. సి కార్యదర్శి శ్రీ ఎస్ సత్యనారాయణ రెడ్డిగారు నేడొక ప్రకటన చేశారు

ఉన్న ప్రేడుయూనియన్లన్నింటిలోకల్లా ఎ పి టి యు సి చాలా పెద్దది రైస్‌మిల్లు ఆయిల్ మిల్లు కార్మిక సంఘాలలో అత్యధికభాగం దీనికే అనుబంధంగావున్నాయి

ఇందులో కాలుగుచేలకు పైగా కార్మికులకు ప్రాతినిధ్యం వహించే ఏడు రైస్‌మిల్లు కార్మికసంఘాలు, నేయికుంటికి పైగా ప్రాతినిధ్యం వహించే మూడు ఆయిల్ మిల్లు సంఘాలూ వున్నాయి

ఆంధ్రప్రభుత్వం తీసుకున్నదీ ఇలాంటి నిష్పక్షపాతమే వ్యవసాయ కూలీ కనీస వేతనాల సంఘంలో ఎ పి టి యు సి కి ప్రాతినిధ్యం లేకుండాచేసింది కార్యదర్శి కార్మికుల కనీస వేతనాల సంఘంలో కూడా ఎ పి టి యు సి కి ప్రాతినిధ్యంలేదు దీన్నిబట్టిచూస్తే ప్రభుత్వం ఈ కనీస వేతనాల సంఘాలను కాంగ్రెసు, ఐ ఎన్ టి యు సి లకు ఉపసంఘాలుగా తయారు చేయజూస్తున్నట్లు తేలుతోంది ఈ సంస్థల కే పరిశ్రమల్లో అజాయాయులెవరూలేక తమిషయం ప్రభుత్వానికి కూడా తెలుసును

అందుకని ప్రభుత్వం ఎ పి టి యు సి పట్ల చూపే ఈ వివక్షను విడనాడాలని గట్టిగా కోరుకున్నాం అన్ని యూనియన్లు అందరు కార్మికుల సమాచారంతో ఈ కనీస వేతనాలను నిర్ణయించవలసిన అవసరంవుంది కనుక ప్రభుత్వం ఇలాంటి వివక్షపాటించడం కార్మిక సభకారి నిర్ణయాలలో విరుద్ధం వేతనాల కార్మికోద్యమం చక్కగా [illegible] ఇది అవరోధ కారిగా వుంటుంది అని శ్రీ సత్యనారాయణరెడ్డిగారు తమ ప్రకటనలో పేర్కొన్నారు (వి వి)

లిపి సంస్కరణ

(1 వ పేజీ తరువాయి)

ప్రశ్నావళిని ప్రజాభిప్రాయం కోసం ప్రకటించారు. ఈ ప్రశ్నావళికి 1959 జనవరి 31వ తేదీలోగా సమాధానాలు పంపవలసి వుంది సమాధానాలను "ఆంధ్రప్రదేశ్ తెలుగులిపిసంస్కరణ సంఘం కార్యదర్శి శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు, ఆంధ్ర సారస్వత పరిషత్తు కార్యాలయం, తిలక్ రోడ్డు, హైద్రాబాదు 1" అనే చిరునామాకి పంపాలి

ప్రశ్నలు

లిపి సంస్కరణ సంఘంవారు ప్రకటించిన ప్రశ్నలు ఇవి

1 పైపు, లినోటైపు యంత్రాలకు ముద్రణమునకు అనుగుణముగా తెలుగుకంపిని సంస్కరించ వలసిన అవసరత ఉన్నదా? లేదా?

2 ఉన్న అక్షరాలలో తీసివేయవలసినవిగాని వాటికి అదనముగా చేర్చవలసినవిగాని, మార్చవలసినవిగాని, ఏవైనా ఉన్నదా? ఎట్లు?

3. సంయుక్తాక్షరాల స్వరూపాలు మెట్లుండవలెను? వాటిలో క్రిందగాని, మీదగాని అక్షరాలు చేర్చకుండా ఒకేపంక్తిలో వరుసగా వ్రాయుటకు వీలగునట్లు అమర్చుట సాధ్యమా? ఎట్లు?

4 ప్రాతలిపిలోని ముద్రణానుగుణముగా సంస్కరించబడిన లిపిలోని వ్యత్యాసము ఉండవలసి యున్నదా? ఎట్లు?

5. ఇప్పటి లిపిలోలేని ఉచ్చారణములకు ప్రత్యేక సంకేతములు చేర్చవలసి యున్నదా? ఎట్లు?

6. తెలుగు-కన్నడ భాషల లిపులకు గల సామీప్య సాదృశ్యాలను గమనించి ఈ రెంటికిని ఏకలిపి రూపొందించుట అవసరమా? ఎట్లు?

7 సంస్కరణ అవసరమైనచో అది ఆచరణలో పెట్టుటకు కార్యక్రమములేవి?

8 సంస్కరించబడిన లిపిలో తెలుగు అంకెలు ఉండవలెనా? ఇంగ్లీషు అంకెలుండవలెనా?

ఈ ప్రశ్నావళికి నిర్ణీత వ్యక్తులుగా సమాధానాలు పంపాలని లిపి సంస్కరణ సంఘంవారు కోరుతున్నారు. (వి వి)

నెహ్రూతో నుక్రుమా చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 28

ప్రధాని నెహ్రూతో జరిగిన సంభాషణలను గురించి నెబుతూ నుక్రుమా ఇలా తెలిపారు

"అనేక అంశాలను గురించి మేము మాట్లాడాము సమస్యలను పరిష్కరించడంలో ప్రధాని నెహ్రూకు గల అనుభవాన్నుండి మాకు చాలా నేర్చుకోవాలనికి ప్రయత్నిస్తున్నాను

ఘానాకు భారతదేశ ఆర్థికసహాయం విషయం ఇప్పటి కింకా చర్చకు రాలేదు అయితే భారతదేశం తన ఇంజనీర్లనూ, వైద్యులనూ, పరిపాలనోద్యోగులనూ పంపి మాకు సహాయం చేస్తూంది" అని ఆయన అన్నారు

పైవేటు పరిశ్రమలు భారతదేశంలో పెంపొందినంతగా ఘానాలో అభివృద్ధి పొందలేదు ఘానాలో ఒక పంచవర్ష ప్రణాళికను తలపెట్టాము అందులో ప్రభుత్వ రంగము, మిశ్రమ రంగము, ప్రైవేటు రంగము అని మూడు రంగాలుంటాయి



మా దత్తత తండ్రిగారయిన శ్రీ పేతపూడి వీర శరభయ్యగారు ది 20 12 58 శనివారం పగలు 1 10 నిముషము శివసాన్నిధ్యము చెందినారు పై సందర్భమున నాకు సానుభూతి తెలియజేసిన అందు మిత్రులకు యీ ప్రకటన ద్వారా నా కృతజ్ఞతా పూర్వక నమస్కృతులు అందజేయుచున్నాను

ఇట్లు భవదీయుడు
పేతపూడి క్రోధేశ్వరరావు,
గుర్లావుతుడు 31-12-58

కేరళ ఆహార పరిస్థితిపై ఢిల్లీలో ఉన్నతస్థాయిలో చర్చ

ఏదో ఒక ప్రత్యేక ఏర్పాటు చేయటానికి కేంద్ర ప్రభుత్వం అంగీకారం

న్యూఢిల్లీ, డిసెంబరు 9

కేరళ ఆహార సమస్యపై ఢిల్లీలో నేడు ఉన్నత స్థాయిలో చర్చలు జరిగాయి.

ప్రధాని నెహ్రూ, కేంద్రఆహార మంత్రి శ్రీ వైయస్, కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, కేరళ ఆహార మంత్రి శ్రీ కె కె జాన్, ఆంధ్ర ఆహారమంత్రి శ్రీ తిమ్మారెడ్డి, కేంద్ర ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ థామస్‌గార్లు హాజరైన సమావేశంలో ఈ సమస్యను చర్చించారు

కేరళలో ఆహార పరిస్థితి విషమంగా వుందనీ, ఆంధ్రలో ఆహార ధాన్యాలను కేరళ ప్రభుత్వం ఖరీదు చేసే విషయంలో కేంద్రం విధించిన పరిమితులవల్ల తాము చాలా ఇబ్బందులకు లోనవుతామని వస్తున్నదని శ్రీ నంబూద్రిపాద్ ఈ సమావేశంలో వివరించినట్లు తెలుస్తోంది

ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొనేలాగా కేరళకు ఏదో ఒక ప్రత్యేక ఏర్పాటు చేస్తామని కేంద్ర ప్రభుత్వం తరపున ఈ సమావేశంలో హామీ యివ్వబడినట్లు తెలుస్తోంది

ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధులతో చర్చించిన మీదట ఈ ప్రత్యేక ఏర్పాటునకు నిర్ణయించగలమని కేంద్ర తరపున ప్రతినిధులు పేర్కొన్నారు

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేటి కాలికి తిరువనంతపురానికి బయలుదేరి వెళుతున్నారు కేరళ ఆహార మంత్రి శ్రీ జాన్ మాత్రం మరికొన్నిరోజులు ఢిల్లీలోనేవుండి, కేంద్ర ప్రభుత్వం చేస్తానంటున్న ప్రత్యేక ఏర్పాటులను గురించి చర్చించుకొంటారు

తమ రాష్ట్రంలో చాపడిపోలను నిర్వహించేందుకు వీలుగా ఆంధ్రలో కంట్రోలు ధరలకు బియ్యాన్ని తాము కొనడానికి వీలులేక పోతున్నదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ తెలియజేశారు. అందువలన కేంద్రప్రభుత్వం ఆంధ్రలోబియ్యాన్ని సేకరించడమో లేక మరోపద్ధతిలోనో కేరళ అవసరాలను తీర్చాలని ఆయన కోరారు

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ మాట్లాడుతూ, ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని నిర్ణయం తీసుకొన్న దృష్ట్యా పరిస్థితివంతటిని పునరాలోచించవలసిన అవసరం ఏర్పడిందని అన్నారు. కంట్రోలు ధరలకు కేరళ బియ్యాన్ని సరఫరా చేసే విషయాన్ని గురించికూడా పరిశీలించవలసి వున్నదని అన్నారు.

ఆంధ్రఆహారమంత్రిమాట్లాడుతూ, కంట్రోలు రేటుకు బియ్యాన్ని సేకరించే పద్ధతిని అనుసరించడంవలన ఆంధ్రలోని మెట్టుల జిల్లాలలోని ఉత్పత్తిదారులకు నష్టం కలుగుతుందని అన్నారు

కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి ప్రసంగిస్తూ, కొత్తపంట మార్కెట్టులోకి వస్తున్నదనీ, అందువలన ధరలు తగ్గగలవని చెప్పినట్లు తెలుస్తోంది అందువలన ఆంధ్రలో కంట్రోలు ధరలకే కేరళ బియ్యాన్ని కొనడానికి వీలు ఏర్పడగలదని ఆయన చెప్పారు కేరళ ప్రభుత్వం తరపున బియ్యాన్ని సేకరించే బాధ్యతను కేంద్రం తీసుకోవలసి వస్తుందని ఆయన చెప్పారు అయితే ఏదైనా ఇబ్బంది ఏర్పడితే ఆదుకోవడానికి కేంద్రం సిద్ధపడుతుందని తెలిపారు

సోషలిస్టుపార్టీలో నూటికి 70 మంది ప్రజాసోషలిస్టుపార్టీతో ఏకం కావడానికి అనుకూలంగా వున్నారని ఆ పార్టీ మాజీ కార్యదర్శి శ్రీ బిపిన్ పాల్ ప్రకటించారు

శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ భారతీయ జనసంఘం ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డారు

పైక్స్‌పీక్ పర్వతము మీదున్న తలపిన్నువంటి పంపుల నెక్కుట



ఈ టైరు అతి సురక్షితమైన
మోటారు నడకకు
తగినట్టిదని ధృవపర్చినది

ఎడతెగకుండా జరుగుచున్నట్టి 29 వ వందేమునందు, పైక్స్‌పీక్ ఎక్కుటలో గెలుపొందిన కార్లకు ఫైర్‌స్టోన్ టైరులు ఉన్నవి ఆ కార్లు వంపులుగా దుమ్మ గులకరాళ్ళతోగూడియున్న మార్గములమీద పోరాడినవి ఈ టైర్లను నిర్మించినట్టి నిర్మాణ నైపుణ్యము శ్రేష్ఠతతోనే నిర్మించ బడినట్టి ఫైర్‌స్టోన్ టైరులు మీ కారుకు అత్యంత భద్రతను నమ్మికను కలిగించును

Firestone
ఫైర్ స్టోన్
న్యూ డీలక్స్ ఛాంపియన్ & ట్యూబ్ రహితము లేక ట్యూబ్ సహితము
కారును నడుపువారికి మనశ్శాంతిని గలిగించునట్లు నిర్మించబడిన టైర్

J 37

విశ్వావసు నామ సంవత్సర

చాంద్రమాన మార్గశిరమాసం
బహుళ పంచమి తు. 8-14
షష్ఠి తె 5-43

చైనాలోని ఇసుం నిల్వలు

హాంకాంగ్, డిసెంబరు 29

మండి ఇసుము నిధుల విషయంలో ప్రపంచం అంతటిలోకి చైనాఇప్పుడు రెండవ స్థానంలోకి వచ్చింది శేషమంతటా జరిగి భూగర్భ పరిశోధకులు ఫలితంగా చైనాలో పదివేల కోట్ల టన్నుల మండిఇసుము నిక్షేపాలున్నవని తేలిందని 'నవచైనా వార్తాసంస్థ' ప్రకటించింది ప్రపంచంలో మొదటి స్థానం సోవియట్‌ది

పాడ్యమి సమ్మెకు పిలుపు

విశాఖపట్నం, డిసెంబరు 28

29 వ తేదీ సాయంత్రం డ్రైవర్ల సంఘ కార్యవర్గం పట్టణ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో జరిగింది విశాఖ డ్రైవర్ల సమ్మెకు సంఘీభావం ప్రకటిస్తూ డిసెంబరు 30-0-0 నాడు నిరాహారం చేపట్టాలని తీర్మానించారు

ఒక్కొక్క రిక్షాకు యజమాని ఎక్కువమంది అద్దెకు కలిగివుండటం, ఒక్కొక్క రిక్షాకు ఇద్దరు డ్రైవర్లు పనిచేయడం, రిక్షా లైసెన్సుల సంఖ్య పెంచాడని తమ కోర్కెలను డిసెంబరు 30 వ తేదీన మంత్రి శ్రీ డి సంజీవయ్యగారి దృష్టికి తీసుకొనిపోవాలని సమర్పించాలని తీర్మానించారు

జాయింట్ లేబర్ యూనియన్ కార్యవర్గ సమావేశం యీనెల 29 వ తేదీన సంఘాధ్యక్షులు శ్రీ గారపాటి సత్యనారాయణగారి అధ్యక్షతన సమావేశమై విజయవాడ రిక్షా కార్మికుల సమ్మె యెడల తమ సానుభూతిని ప్రకటిస్తూ డిసెంబరు 30-0-0 నాడు నిరాహారం చేపట్టాలని తీర్మానించారు

ఇసుం నిల్వలు

హాంకాంగ్, డిసెంబరు 29

మండి ఇసుము నిధుల విషయంలో ప్రపంచం అంతటిలోకి చైనాఇప్పుడు రెండవ స్థానంలోకి వచ్చింది శేషమంతటా జరిగి భూగర్భ పరిశోధకులు ఫలితంగా చైనాలో పదివేల కోట్ల టన్నుల మండిఇసుము నిక్షేపాలున్నవని తేలిందని 'నవచైనా వార్తాసంస్థ' ప్రకటించింది ప్రపంచంలో మొదటి స్థానం సోవియట్‌ది

విశాలాంధ్ర పత్రిక సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కొత్తగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ